For advertisements
Call @
9985253306
9440662699

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU




అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 122, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2
బుధవారం,18-10-2023
9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015

Wanted News Conributors in AP, TS for Rajadhanivartalu.com website and also News Paper - Rajadhani Vartalu daily.

If you are a computer savvy, can write in English and Telugu, Have got print and digital media media experience , they you may be a fit for our Organization

Call us to find more about us and see if you like work in a thriving environment

9985253306

Ayurvedic Consultation
Dr. Viswanath
9393990138

For Ad. call us at
9440662699

rajadhanivartalu.com

## ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం వైయస్.జగన్

- విశాఖపట్నం మధురవాడ ఐటీ హిల్ నెంబరు 2 వద్ద ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం వైయస్.జగన్.
- అనంతరం ఇన్ఫోసిస్ ప్రతినిధులను, సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడిన ముఖ్యమంత్రి.
- ఇన్ఫోసిస్ ప్రతినిధులు నిలంజన్ రాయ్(చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్), నీలాద్రిప్రసాద్ మిశ్రా(వైస్ ప్రెసిడెంట్), ఇతర ఇన్ఫోసిస్ ప్రతినిధులకు, నా మంత్రివర్గ సహచరులకు, ఇతర అతిధులకు అభినందలు.



**విశాఖపట్నం:** ఇన్ఫోసిస్ ప్రారంభోత్సవంలో భాగం అయినందుకు చాలా ఆనందంగా ఉంది. ఎందుకు అంటే... విశాఖపట్నం నగరానికి విశేషమైన సామర్ధ్యం ఉంది. హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై తరహాలో విశాఖపట్నం కూడా ఐటీ హబ్‌గా మారబోతోంది. ఆ స్ధాయిలో ఈ నగరానికి సహాకారం అందిస్తున్నాం. రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ తరహా మెట్రో నగరం ఆంధ్రప్రదేశ్‌లో లేదు. ఐటీ, ఐటీ సేవలకు సంబంధించిన పరిశ్రమలు గతంలో విశాఖపట్నంలో ఏర్పాటు కాలేదు. వాస్తవానికి ఆ కంపెనీల ఏర్పాటుకు కావాల్సిన అన్ని అర్హతలు, సామర్ధ్యం విశాఖలో ఉన్నప్పటికీ... ఈ కంపెనీలన్నీ అప్పటి రాజధాని హైదరాబాద్ నగరంలోనే ఏర్పాటు అయ్యాయి. అప్పట్లో విశాఖపట్నానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు. అయినప్పటికీ ఏపీలో విశాఖపట్నం అతిపెద్ద నగరం. టయర్ వన్ సిటీగా ఎదగడానికి కావాల్సిన అన్ని అర్హతలు, సామర్ధ్యం ఈ నగరానికి ఉన్నాయి.

విశాఖలో ఇప్పటికే అత్యంత ప్రతిష్టాత్మక సంస్ధలు ఏర్పాటు అయ్యాయి. 14 ఇంజనీరింగ్ కాలేజీలు, 8 యూనివర్సీలు, 4 మెడికల్ కాలేజీలు, 12 డిగ్రీ కాలేజీలతో విశాఖపట్నం ఎడ్యుకేషన్ హబ్‌గా తయారయింది. ఇక్కడ నుంచి ఏడాదికి దాదాపు 12వేల నుంచి 15 వేల మంది ఇంజనీర్లు తమ డిగ్రీ పూర్తిచేసుకుని వస్తున్నారు. వీటితో పాటు ఐఐఎం, నేషనల్ లా యూనివర్సిటీ వంటి అత్యంత ప్రతిష్టాత్మక సంస్ధలు కూడా విశాఖపట్నంలో ఉన్నాయి. ఇది విశాఖపట్నం సామర్ధ్యం. ఇక్కడే ఐఓసీ, దాదాపు 20వేల నేవల్ అధికారుల కుటుంబాలతో కూడిన ఈస్టర్న్ నేవల్ కమాండ్ వంటి పబ్లిక్ సెక్టార్ సంస్ధలు కూడా ఉన్నాయి. తీరప్రాంత ఆధారిత మౌళికసదుపాయాలు, విశాఖపట్నం, గంగవరంలలో రెండు బలమైన పోర్టులు కూడా ఉన్నాయి. వీటితో పాటు శ్రీకాకుళంలో కూడా మూడో పోర్టు వస్తుంది. కేవలం మరో రెండేళ్లలోనే ఇక్కడ అత్యంత సుందరమైన అంతర్జాతీయ పౌర విమానాశ్రయం అందుబాటులోకి రాబోతుంది.

మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే.. నేను కూడా త్వరలోనే విశాఖకు షిఫ్ట్ అవుతాను. మా అధికారులు కార్యాలయాలు, ఇతర అంశాలకు సంబంధించిన ఏర్పాట్లలో ఉన్నారు. ముఖ్యమంత్రితో పాటు సీఎంఓ కార్యాలయ అధికారులు, ఇతర సిబ్బంది అంతా ఇక్కడికే వస్తారు. డిసెంబరులోపు విశాఖకు మారుతాం. నేను కూడా విశాఖలోనే నివాసం ఉంటాను.

టయర్ వన్ నగరంగా ఎదగడానికి ఈ రకమైన తోడ్పాడు విశాఖనగరానికి అవసరం. ఆ రకమైన తోడ్పాటును ఇన్ఫోసిస్ అందించగలదని నేను బలంగా నమ్ముతున్నాను. 3.28 లక్షల మంది ఉద్యోగులు, 18.5 బిలియన్ డాలర్ల రెవెన్యూ సామర్ధ్యంతో ఉన్న ఇన్ఫోసిస్‌తో పాటు, టీసీఎస్, విప్రో వంటి సంస్ధలు ఏ నగరం యొక్క ఐటీ స్వరూపాన్ని, ముఖచిత్రాన్ని అయినా పూర్తిగా మార్చివేస్తాయి. ఇప్పుడు ఇన్ఫోసిస్ వస్తుంది. రానున్న రోజుల్లో మిగిలిన ఐటీ కంపెనీలు కూడా ఆ జాబితాలో చేరనున్నాయి. విశాఖలో ఆదానీ డేటాసెంటర్ కూడా రాబోతుంది. ఇంటర్నెట్ కేబుల్ మనకు ఎక్స్‌క్లూసివ్‌గా సింగ్‌పూర్ నుంచి వస్తుంది. రాబోయే రెండేళ్లలో డేటా సెంటర్ రానుంది. క్లౌడింగ్‌తో పాటు ఐటీ రంగంలో చాలా మార్పులు రానున్నాయి. ఇవన్నీ సాకారం కానున్నాయి. ఇప్పటికే ఇన్ఫోసిస్ వచ్చింది.

నిలంజన్, నీలాద్రిప్రసాద్, సురేష్, రఘు వంటి ఐటీ నిపుణులతో మాట్లాడిన తర్వాత వీళ్లంతా కచ్చితంగా ఒకరోజు విశాఖ ఐటీలో అద్భుతాలు సృష్టిస్తారని బలంగా నమ్ముతున్నాను. నాకు ఆ నమ్మకం ఉంది. ఇవాళ 1000 మందితో ఇక్కడ ప్రారంభం అయిన ఇన్ఫోసిస్... రానున్న రోజుల్లో మరింత విస్తరించాలని ఆకాంక్షిస్తున్నాను. నేను కచ్చితంగా చెప్పగలను విశాఖ కలలను సాకారం చేసే లక్ష్యంగా నిలుస్తుంది. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, ఇన్ఫోసిస్‌తో కలిసి విశాఖ ఐటీ రంగంలో బహుముఖ ప్రగతిని సాధిస్తుంది. అందరికీ హృదయపూర్వక అభినందనలు.

మీకు మరొక్కసారి హామీ ఇస్తున్నా ఏ అవసరం ఉన్నా... మేం కేవలం ఒక్క ఫోన్ కాల్ దూరంలోనే ఉంటాం. దీన్ని దృష్టిలో పెట్టుకొండి. మీకు ఏ అవసరం వచ్చినా మీకు అండగా నిలబడతాం అని సీఎం ప్రసంగం ముగించారు.

## "బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్"



"బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్" ను తయారు చేయడంలో స్వయం సహాయక సంఘాలు చురుకుగా పాల్గొనాలని "గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ" ముఖ్య కార్య నిర్వహణాధికారి శ్రీ.ఎ.ఎమ్.డి ఇంతియాజ్, ఐ.ఎ.ఎస్. గారు పిలుపునిచ్చారు.

సుమారుగా 90 లక్షల మంది మహిళలు గ్రామీణ ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాలలో సభ్యులుగా ఉండి వివిధరకాల జీవనోపాధులు చేపట్టి ఆర్థికంగా ఎదుగుతూ ఉన్నారు. సామాజిక అంశాలలో కూడా పాల్గొని బాల్య వివాహాలు, రక్తహీనత, పిల్లల విద్య వంటి అంశాలపై పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాబట్టి తేది 16.102023 నాడు అందరు స్వయం సహాయక సంఘాలు "బాల్య వివాహాలు" కు వ్యతిరేకంగా క్యాంపెయిన్ నిర్వహించాలని సూచించడం జరిగింది.


క్యాంపెయిన్ లో భాగంగా "లైవ్ ఓత్" కార్య క్రమం సెర్ప్, విజయవాడ కార్యాలయము నుండి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ %ఔ% గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి శ్రీ బి.రాజశేఖర్, ఐ.ఎ.ఎస్ గారు, గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ ముఖ్య కార్య నిర్వహణాధికారి, శ్రీ ఎ.ఎమ్.డి ఇంతియాజ్, ఐ.ఎ.ఎస్, గారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రాజెక్ట్ అధికారులు, సిబ్బంది మరియు స్వయం సహాయక సంఘం సభ్యులతో ప్రమాణం చేయించడం జరిగింది.

ప్రతినెలా తమ రెండవ సమావేశములో తప్పని సరిగా రక్తహీనత, బాల్యవివాహాలు, విద్య ఈ 3 అంశాలపై అజెండా ను పెట్టుకుని తప్పనిసరిగా చర్చ జరగాలి, బాల్య వివాహాలు ఎందుకు చేయకూడదో సైంటిఫిక్ గా చర్చ చేసి పిల్లలను, పెద్దలకు అర్థం అయ్యేలా కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలియ చేసారు. ఒక్క వివాహం కూడా జరుగకుండా మహిళా సంఘాలు బాధ్యత తీసుకోవాలని తెలియ చేసారు.

ఈ క్యాంపెయిన్ లో మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు "లైవ్ ఓత్ లో పాల్గొనటంతో పాటుగా తమ గ్రామాలలో అందరూ కలిసి ప్రమాణం చేసి, వ్రాత పూర్వక ప్రమాణాలను వారి తీర్మానం పుస్తకంలో రాసి (రిటన్ ఓత్) సంతకం చేస్తారు. డిజిటల్ ఓత్ లో కూడా సబ్మిట్ చేస్తారు. అదే విధంగా ప్రాజెక్ట్ సిబ్బంది కూడా పై అన్ని కార్యక్రమంలో పాల్గొన్నారు.

కైలాష్ సత్యార్థి ఫౌండేషాన్, బచపన్ బచావో ఆండోళన్, వాసవ్య మహిళా మండలి వారి భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

## ఎపి విజన్-2047 రాష్ట్ర స్ట్రాటజిక్ ప్లాన్ పై సిఎస్ అధ్యక్షతన స్టీరింగ్ కమిటీ సమావేశం



అమరావతి,16 అక్టోబరు: 2047 నాటికి వికసిత్ భారత్ (అభివృద్ధి చెందిన భారతదేశం)గా మారాలనే లక్ష్యానికి అనుగుణంగా ఎపి విజన్-2047పై రాష్ట్ర స్ట్రాటజిక్ ప్రణాళిక రూపకల్పనకు సంబంధించి సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస.జవహర్ రెడ్డి అధ్యక్షతన స్టీరింగ్ కమిటీ సమావేశం జరిగింది.వచ్చే 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజన్-2047 కింద అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు చేపట్టాల్సిన చర్యలు రూపొందించాల్సిన స్ట్రాటజిక్ ప్రణాళిక అమలుపై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం అధికారులకు ఒక ప్రజెంటేషన్ ఇచ్చింది.ఈసందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.జవహర్ రెడ్డి మాట్లాడుతూ నీతి ఆయోగ్ బృందం ఎపి విజన్-2047 కు సంబంధించి మంచి ముసాయిదాను సిద్ధం చేసిందని పేర్కొన్నారు.అయితే దాని అమలుకు తగిన నిధులు సమకూర్చుకోవడమే పెద్ద సవాళ్ అని ఇందుకు కేంద్ర ప్రభుత్వం తగిన విధంగా సహాయం అందించగలిగితే ఎపిని 2047 నాటికి అన్ని రంగాల్లో మెరుగైన రీతిలో అభివృద్ధి పథంలోకి తీసుకురావచ్చని చెప్పారు.వివిధ సెక్టార్ల వారీగా చేపట్టాల్సిన అంశాలపై నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో ఈనెల మూడవ వారంలో రాష్ట్ర స్థాయిలో వర్కు షాపులను నిర్వహించడం జరుగుతుందన్నారు.సమాజంలో దారిద్ర్యరేఖకు దిగువనున్నవారికి ఆయుస్మాన్ భారత్ కింద బీమా కల్పిస్తున్న విధంగానే దారిద్ర్యరేఖకు ఎగువనున్న వారికి ఒక బీమా పధకం ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి సిఎస్ జవహర్ రెడ్డి సూచించారు.

ఈసమావేశంలో నీతి ఆయోగ్ డైరెక్టర్,టెక్నాలజీ టాఫిక్ నిపుణుడు అంకుశ్ వధేరా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ ప్రాజెక్టు లక్ష్యాలు మరియు టీం అప్రోచ్ గురించి వివరించారు.ముఖ్యంగా థీమ్ వారీ విజన్ మరియు మాక్రో గోల్స్ పై వివరిస్తూ ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి తీర ప్రాంతంలో వాణిజ్యం,పర్యాటక రంగం,షిప్ బిల్డింగ్ వంటి రంగాల్లో అభివృద్ధికి గల అవకాశాలపై వివరించారు.అదే విధంగా వ్యవసాయ,ఉద్యానవనం తోపాటు ఆక్వాకల్చర్ రంగాల్లో భారత దేశంలోనే ప్రముఖ హబ్ గా ఉన్న ఎపిని రానున్న రోజుల్లో ఈరంగాల్లో మరింత అభివృద్ధి చేయడం ద్వారా నిర్దేశిత లక్ష్యాన్ని సాధించేందుకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని స్పష్టం చేశారు.అదే విధంగా హై వాల్యూ ఇండస్ట్రియల్ క్లస్టర్లు,నెక్ట్స్ జనరేషన్ సర్వీస్ హబ్, పట్టణాలు,నగరాల్లో ఆర్ధిక,సామాజికాభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ఆవశ్యకత వంటి అంశాలపై వివరించారు.ఇంకా వివిధ థీమ్ ల వారీగా తీసుకోవాల్సిన చర్యలు ఇతర అంశాలపై ఆయన వివరించారు.

తొలుత ఈసమావేశానికి రాష్ట్ర ప్రణాళికాశాఖ కార్యదర్శి గిరిజా శంకర్ స్వాగతం పలికారు.ఇంకా ఈసమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్,ఆశాఖ కమీషనర్ సురేశ్ కుమార్,వైద్య ఆరోగ్యశాఖ కమీషనర్ జె.నివాస్,నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం నీతి ఆయోగ్ అడ్వయిజర్(పిపిటి)సిహెచ్.పి.సారధి రెడ్డి,డైరెక్టర్ డా.శశాంక్ షా,ప్రాజెక్టు లీడ్ అభిషేక్ గుప్తా,ప్రాజెక్టు కో-లీడ్ కేశవ్ దామిని,స్పెషలిస్ట్ మానిటరింగ్ అండ్ ఎవల్యూషన్ బిలాప్ నాందే,కన్సల్టెంట్లు షివిల్ అగర్వాల్,సుచేత్ కుమార్,స్వరూప్ పాల్గొనగా వీడియో లింక్ ద్వారా ఆర్ధికశాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్,టిఆర్అండ్బి కార్యదర్శి ప్రద్యుమ్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పర్యటనలో ముఖ్యమంత్రికి సమస్యలను విన్నవించుకున్న బాధితులు

- **వారి సమస్యలు విని చలించిపోయిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి**
- **తక్షణమే ఆర్థిక సాయం అందించాలని జిల్లా కలెక్టర్ కు మౌఖిక ఆదేశాలు**
- **లక్ష రూపాయలు చొప్పున ఇద్దరు**

### బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందజేసిన జిల్లా కలెక్టర్

- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన బాధితులు

అనకాపల్లి,అక్టోబర్,16: పరవాడ మండలం పరవాడ వద్ద రూ.450 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన యూజియా స్టెరిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రారంభోత్సవ అనంతరం తిరుగు ప్రయాణంలో హెలీప్యాడ్ వద్దకు చేరుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతున్న బాధితులు కలిసి వైద్యచికిత్స నిమిత్తం ఆర్థిక సాయం కావాలని విన్నవించుకున్నారు. కశింకోట మండలం, విసన్నపేట గ్రామ పంచాయతీకి చెందిన యన్. లోకేష్ (13), యన్. గుణసాగర్ (11) ఇద్దరు పిల్లలు తలసేమియాతో బాధపడుతున్నారు, 15 రోజులకు ఒక సారి హైదరాబాద్ లేదా విశాఖపట్నంలో రక్త మార్పిడి చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ని కలసి తమ సమస్యను విన్నవించగా ముఖ్యమంత్రి బాధితుల సమస్యలను ఓపికగా విని వారితో కాసేపు మాట్లాడి వారిలో మనోధైర్యం నింపే ప్రయత్నం చేస్తూ, మేమున్నామని ధైర్యం నింపారు. ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ప్రస్తుత ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ రవి పట్టాన్ శెట్టి ని ఆదేశించారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ ఇద్దరు పిల్లలకు రెండు లక్ష రూపాయలు చెక్ అంద చేశారు. ఆర్థిక సహాయం అందుకున్న బాధితుల తల్లి, కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటామని, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేశారు.

రాజధాని వార్తలు

## నీ హద్దుల్లో ఉండు...అంటున్న హమాస్...

ఇజ్రాయెల్‌పై హమాస్ గ్రూపు ఇటీవల జరిపిన దాడుల్లో తమ భూమి తమ ప్రాంతం విడిచి వెళ్ళమని, ఇది అత్యంత అవసరమని స్పష్టంగా తెలిపారు. ఇజ్రాయెల్ ఆక్రమిత గజా, వెస్ట్‌బ్యాంక్ ప్రాంతాలను విడిచిపెట్టాలని వారు ప్రగాఢంగా కోరుకుంటున్నారు. గత 17 సంవత్సరాలకు పైగా ఇజ్రాయెల్ పాలస్తీనాలోని కొన్ని ప్రాంతాలను ఆక్రమించుకున్న విషయం ప్రపంచ దేశాలకు తెలిసిందే. అనేక సార్లు యునైటెడ్ నేషన్స్ ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాలను ఖాళీ చేయమని ఇజ్రాయెల్‌ను ఆదేశించాయి. అయితే ఇజ్రాయెల్ ఐక్యరాజ్యసమితి తీర్మానాలను ఎప్పుడూ వినలేదు, బదులుగా వారు మరింత పాలస్తీనా భూభాగంలో ఆక్రమిత బ్లాక్‌లను సృష్టించడానికి ప్రయత్నించారు.

గాజా ప్రాంతాన్ని నియంత్రిస్తున్న హమాస్ గ్రూప్ చాలా కాలంగా ఉంది . వారం క్రితం దాడి చేయడం ద్వారా ఇజ్రాయెల్‌కు షాక్‌కు గురిచేసింది. దాడి తరువాత వారు 150 లేదా అంతకంటే ఎక్కువ మంది ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా తీసుకున్నారు. ఇజ్రాయెల్ పౌరులకు బదులుగా తమ ఖైదీలను విడుదల చేయాలని హమాస్ గ్రూప్ డిమాండ్ చేశారు.

మరోవైపు ఇజ్రాయెల్ మొండిగా వ్యవహరిస్తోంది. ప్రతీకారంతో హమాస్ ప్రాంత గాజా పై బాంబుల వర్షం కురిపించింది. అనేక నివాస ప్రాంతాలను బాంబులతో పేల్చివేశారు. గాజా లో నివసిస్తున్న పాలస్తీన్‌లను వెంటనే విడిచిపెట్టమని కోరారు. 1.1 మిలియన్ల మంది ప్రజలు ఎక్కడికి వెళ్లలేరని పరిస్థితి. కానీ వారు వెళ్లకపోతే, ఇజ్రాయెల్ బాంబులతో చనిపోతారని హెచ్చరించారు.

ఈ యుద్ధంలో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇజ్రాయెల్ లేదా పాలస్తీనాలతో తమ మద్దతు ప్రకటించాయి. ఉధృతమవుతున్న ఈ సమస్యకు పరిష్కారం లేదా రెండు వైపుల నుండి కాల్పుల విరమణ పరిష్కారాన్ని కనుగొనడం అత్యంత అనివార్యమని చెప్పక తప్పదు.

ఆక్రమిత పాలస్తీనా ప్రాంతాల నుండి ఇజ్రాయెల్ దళాలను ఖాళీ చేయడం ద్వారా పాలస్తీనాల ప్రాథమిక హక్కులు రక్షించబడాలని, వారి భూమిని తిరిగి ఇవ్వాలని , పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించాలని పాలస్తీనా ప్రజలు కోరుకుంటున్నారు. ఇది ఎప్పుడు జరుగుతుందో ఎవరికీ తెలియదు, కానీ ఖచ్చితంగా పాలస్తీన్‌లు వెంటనే ఇది జరగాలని ప్రపంచ దేశాలను అనేక సంవత్సారాల నుండి అభ్యర్థిస్తున్నాయి. ఇది జరుగుతుందని ఆశిస్తున్నాను. వ్యక్తిగత పౌరుల మధ్య లేక దేశాల మధ్య శాంతి నెలవుండాలంటే ఎవరి హద్దుల్లో వారు ఉండాల్సిందే. ఆ లక్ష్మణ రేఖను దాటకూడదు కదా...

# బీసీ ల సాధికారితకు 'జనగణనలో కులగణన' నిర్ణయం చారిత్రాత్మకం

ఆంధ్రప్రదేశ్ లో జగన్ ప్రభుత్వం తీసుకున్న జనగణనలో కులగణన నిర్ణయం చారిత్రాత్మకమైనదని, దీనితో ఏ ఏ కులాల జనాభా ఎంత ఉందో తెలుస్తుందని, వారి దామాషా మేరకు వివిధ పథకాల ద్వారా నిధులు, రాజకీయంగా పదవులు కేటాయించటం ద్వారా బలహీన వర్గాలైన బీసీల సాధికారితకు కులగణన ఎంతో దోహదపడుతుందని ప్రముఖ బీసీ నేత, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. బలహీనవర్గాలుగా ఉన్న బీసీలు చాకలి, మంగలి వంటి సేవావృత్తులు చేస్తూ, గీత, నేత వంటి సామాజిక వృత్తులు నిర్వహిస్తూ, మరి కొన్ని యాచక, సంచార జాతులుగా ఉంటున్నాయని, భూమికి, అన్ని రకాల సంపదలకు, విద్య విజ్ఞానాలకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు, పదవులు, హోదాలతో పాటు కనీస గౌరవానికి కూడా నోచుకోని, వీటన్నింటికీ దూరం కాబడ్డ జాతులుగా, 139 కులాలుగా, వెనుకబడిన తరగతుల ప్రజలుగా ఉన్నారన్నారు. దేశ జనాభాలో 54 శాతంగా ఉన్న బీసీలకు అనాదిగా అన్ని విధాల అన్యాయం జరుగుతూనే ఉందని, అన్ని రంగాలలో వీరికి దక్కాల్సిన వాటా కోటాలను మిగతా సామాజిక వర్గాలు కొల్లగొట్టుకు పోతూనేఉన్నాయని, వీరికి జరుగుతున్న నష్టాల్ని, పడుతున్న కష్టాల్ని ఇంతవరకు సరిగా ఏ ప్రభుత్వాలు పట్టించుకోలేదని, తొలిసారిగా ఆంధ్రప్రదేశ్లోని జగనన్న ప్రభుత్వం మాత్రమే బీసీల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అన్ని రంగాలలో 65 శాతానికి పైగా వాటాలవారీగా కోటాల నందించారన్నారు. వివిధ పథకాల ద్వారా డిబిటి విధానంలో నేరుగా బీసీ లబ్ధిదారులకు బ్యాంకు ఎకౌంట్లలో జమ చేయడం ద్వారాను, విద్య, వైద్యం, వ్యవసాయం, గృహవసతి వంటి వాటికి సంబంధించి నాన్ - డిబిటి విధానంలోనూ, రాజకీయంగా సర్పంచ్ నుంచి రాజ్యసభ స్థానాల వరకు రాజ్యాధికారంలోనూ, అన్ని నామినేటెడ్ పదవుల్లోనూ 65 శాతానికి పైగా వాటా ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.

పార్లమెంటు, రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కేటాయించాలనే బిల్లుకు మద్దతు తెలుపుతూనే, 50 శాతం పైగా ఉన్న బీసీ మహిళలకు సబ్ - కోటా ఉండాలనే డిమాండ్ తో పాటు, శాసనమండలి, రాజ్యసభల్లో కూడా మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే డిమాండ్ ను వైఎస్ఆర్సీపీ పార్లమెంటు ఉభయ సభల్లోనూ లేవనెత్తిందన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిలలోని ఉభయ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు కేటాయించలనే బీసీ బిల్లును పార్లమెంటులో తొలిసారిగా ప్రవేశపెట్టింది, బీసీ పక్షపాతిగా వైఎస్సార్ సీపీ పార్టీయే నని గర్వంగా చెబుతున్నామన్నారు. బీహార్ తర్వాత జనగణనలో కులగణన చేయాలనే నిర్ణయం తీసుకుని, నవంబర్ 15 నుండి ప్రారంభిస్తున్న జగనన్న ప్రభుత్వానికి బీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలతో పాటు అన్ని బీసీ కులాల ప్రజలందరూ కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తున్నారన్నారు.

గతంలో 2011 జనాభా లెక్కల సేకరణలో ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, 2017 లో అప్పటి టిడిపి ప్రభుత్వం చేసిన ప్రజా సాధికార సర్వేలలో కులాల జనాభా వివరాలు సేకరించినప్పటికీ, బీసీల జనాభా అత్యధికంగా ఉండటంతోనే, భయపడి వాటిని బహిర్గతం చేయలేదని పలువురు ప్రముఖులు విమర్శించారన్నారు. పార్లమెంటు సాక్షిగా 2021 జనాభా లెక్కల సేకరణలో కుల గణన చేపడతామని అప్పటి హోం శాఖ మంత్రి 2018 లో ప్రకటించినప్పటికీ, అదే బిజెపి ప్రభుత్వం జనాభా లెక్కల్లో కులగణన, చేస్తే దేశం ముక్కలై పోతుందని, జాతీయ సమైక్యత, సమగ్రతలకు విఘాతం ఏర్పడుతుందని, మోసపు మాటలు మాట్లాడటం వెనుక కూడా బీసీల బలానికి జడిసేనని, పలువురు రాజనీతిజ్ఞులు భావిస్తున్నారన్నారు. అలా కాకుండా కేంద్రంతోపాటు అన్ని రాష్ట్రాలు తక్షణమే జన గణనలో కులాల వారి జనాభాను లెక్కించాలని నారాయణమూర్తి డిమాండ్ చేశారు.

-అంకంరెడ్డి నారాయణమూర్తి

## జగనన్న పాలనలో ఎలాంటి తారతమ్యాలు లేవు .. మంత్రి జోగి రమేష్

గూడూరు, అనంతపేట దేశాయిపేట): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న జగనన్న పాలనలో ఎలాంటి తారతమ్యాలు లేవని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ పేర్కొన్నారు.

సోమవారం ఆయన పెడన నియోజకవర్గంలోని గూడూరు మండలం కోకనారాయణ పాలెం సచివాలయ పరిధిలోని వీరనాలతోట, కోకనారాయణపాలెం, అనంతపేట, దేశాయిపేటలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా చేకూరుస్తున్న లబ్దిని ఇంటింటికి తిరిగి గ్రామస్తులకు వివరించి చెప్పారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుల మత ప్రాంత పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలను అందిస్తున్నారని, అర్హతే ప్రామాణికమన్నారు. వాలంటీరు, సచివాలయ వ్యవస్థ ద్వారా అన్ని సంక్షేమ పథకాలను లబ్ధిదారుల గడప వద్దకే చేరుస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన సుదీర్ఘ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి సుపరిపాలనలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

ప్రతి ఒక పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించి అండగా నిలుస్తున్న జగనన్నను చల్లగా ఉండాలంటూ ఆశీర్వదించాలని, రాష్ట్రాన్ని మరింత సంక్షేమ అభివృద్ధిలో ముందుకు నడిపించడానికి ముఖ్యమంత్రికి ప్రోత్సాహాన్ని అందించాలని మంత్రి గ్రామస్తులను కోరారు.

రూ.20.80 లక్షల వ్యయంతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ను ప్రారంభించిన మంత్రి:

గూడూరు మండలం కోకనారాయణపాలెం గ్రామంలో రూ.20.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు.

సోమవారం ఆయన కోకనారాయణపాలెంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తూ మార్గమధ్యంలో ఆ గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ భవనానికి ప్రారంభోత్సవం చేశారు. గ్రామంలోనే అన్ని రకాల వైద్య సేవలతో పాటు ఉచితంగా మందులు అందించడం జరుగుతుందని, గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు.

అనంతరం ఆయన ఆ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం వద్ద రీసర్వే పూర్తి చేసుకున్న వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో గూడూరు మండల ఎంపిపి సంగా మధుసూదనరావు, గూడూరు జెడ్పిటీసి వేముల సురేష్ రంగబాబు, గూడూరు ఎంపిడిఓ డి సుబ్బారావు, తాహసీల్దారు బివి ప్రసాద్, గ్రామ సర్పంచ్ బండి అంజలి కుమారి, పార్టీ నాయకులు తలుపుల వెంకట కృష్ణారావు, గొరిపర్తి రవి, పుప్పాల సురేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

rajadhanivartalu.com






## చంద్రబాబు కు లీగల్ ములాఖత్ ల కుదింపు ప్రభుత్వ కుట్రే

- ములాఖత్ వల్ల జైలులోని సాధారణ ఖైదీలకు ఇబ్బంది అనడంపై టీడీపీ మండిపాటు
- జైళ్ల శాఖ డిఐజికి ఉమ్మడి తూర్పు

గోదావరి జిల్లా టీడీపీ నేతల వినతి పత్రం

రాజమహేంద్రవరం:- తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి ఇచ్చే లీగల్ ములాఖత్ లను కుదించడంపై టీడీపీ నేతలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చంద్రబాబు తన కేసుల్లో సరైన విధంగా న్యాయ పోరాటం చేయకుండా చూడడం కోసమే ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తెచ్చి లీగల్ ములాఖత్ పై ఆంక్షలు పెట్టిందని పార్టీ నేతలు ఆరోపించారు. 39 రోజులుగా జైల్లో ఉన్న చంద్రబాబును రోజూ రెండు సార్లు తన అడ్వకేట్లు కలుస్తున్నారు. అయితే నిన్నటి నుంచి రోజుకు ఒక్క సారి మాత్రమే ములాఖత్ ఉంటుందని అధికారుల తేల్చి చెప్పారు. చంద్రబాబుపై కేసుల మీద కేసులు పెడుతున్నారని....వీటిపై పోరాటం కోసం ఆయన నిత్యం న్యాయవాదులతో సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని నేతలు చెప్పారు. అయితే ప్రభుత్వం లీగల్ ములాఖత్ లను తగ్గించడం ద్వారా లీగల్ ఫైట్ లో చంద్రబాబు ముందుకు వెళ్లకుండా చూడాలన్న కుట్ర చేసిందని నేతలు ఆరోపించారు. లీగల్ ములాఖత్ ల విషయంలో ఆంక్షలు తొలగించి... రోజుకు రెండు సార్లు ములాఖత్ కు అవకాశం ఇవ్వాలని కోరారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన టీడీపీ ముఖ్యనేతలు, ఇంచార్జ్ లు మంగళవారం జైళ్ల శాఖ డిఐజి రవి కిరణ్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం ఇచ్చారు. చంద్రబాబు భద్రత, కుటుంబ సభ్యులకు కూడా మెడికల్ నివేదిక ఇవ్వకపోవడం వంటి అంశాలపై తగు చర్యలు తీసుకోవాలని డిఐజి కోరారు. పార్టీ నేతలు నిమ్మకాలయ చినరాజప్ప, జవహర్, బుచ్చయ్య చౌదరి, జ్యోతుల నెహ్రూ, జోగేశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బూరుగుపల్లి శేషారావు, ఎస్వీఎస్ఎన్ వర్మ, బొడ్డు వెంకట రమణ చౌదరి, మద్దిపాటి వెంకట రాజు తదితరులు పాల్గొన్నారు.

# విధుల పట్ల బాధ్యతగా ఉండాలి-మంత్రి రోజా

- సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపి, రానున్న ఆరు నెలల కాలంలో ఉద్యోగులు తమ విధుల పట్ల బాధ్యతగా ఉండాలి

**-జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆర్కే రోజా**

గూడూరు: ప్రతినిధులతో పాటు అధికారులు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో చొరవ చూపించాలని, రానున్న ఆరు నెలల కాలంలో మీ విధుల పట్ల బాధ్యతగా ఉండాలని మీ వలన ఆ సమస్య పరిష్కారం కాకపోతే జిల్లా కలెక్టర్ద తీసుకెళ్లాలని అప్పటికి కాకపోతే తానూ, కలెక్టర్ సీఎంఓ దృష్టికి తీసుకువెళ్లి తప్పకుండా సరిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల, క్రీడాశాఖ, కృష్ణాజిల్లా ఇంచార్జ్ మంత్రి ఆర్కే రోజా అధికారును ఆదేశించారు.

ఆదివారం సాయంత్రం గూడూరు మండలంలో సుమ కన్వెన్షన్ హాల్లో పెడన నియోజకవర్గ పరిధిలోని కృత్తివెన్ను బంటుమిల్లి పెడన గూడూరు మండలాల తో పాటు పెడన పట్టణానికి సంబంధించి పలు సమస్యలపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు పెడన శాసనసభ్యులు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కే రోజా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో లేకుండా, సరిగా కార్యాలయానికి రాకపోయినా, వివిధ పనులను పెండింగ్ లో పెట్టి, కాంట్రాక్టర్ మా మాట వినడం లేదని తప్పుకోవడం లేదా ప్రజల ఇబ్బందులు, స్థానిక సమస్యలను నిర్లక్ష్యం చేసే ధోరణి తక్షణమే మార్చుకోవాలన్నారు. మీరు చేసిన నిర్లక్ష్యం తప్పులు కారణంగా ప్రజాక్షేత్రంలో ఉన్న మా బోటి నాయకులకు మైనస్ అయ్యే ప్రమాదం ఉందని ఆమె హెచ్చరించారు.

రాష్ట్రంలో గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో దాదాపుగా 2 లక్షల 43 వేల కోట్ల రూపాయలను సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు నేరుగా అందించడమే కాకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా, వెళ్లిన ప్రతి ఒక్క సచివాలయ పరిధిలో స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేశామని అంతేకాక, ఆర్థిక అనారోగ్య పరిస్థితుల్లో బాధపడుతున్న ప్రజలను ఆర్థికంగా బలపరుస్తూ, పలు ప్రాంతాల్లో అభివృద్ధి చేసేందుకు నాయకులు ఎంతో శ్రమిస్తున్నారని ప్రశంసించారు. అలాగే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రతి కుటుంబానికి అవసరమైన 11 రకాల వైద్య సేవలను వారి ఇంటి వద్దకే అందించడమే కాకుండా, స్థానికంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజారోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ చూపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని మంత్రి రోజా కొనియాడారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి.. సాక్షాత్తు ప్రధానమంత్రి ఆలోచన చేయని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రతి ఇంటి తలుపు తట్టి ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మనకు పాలకుడుగా ఉండడం ఈ రాష్ట్ర ప్రజలు చేసుకున్న గొప్ప అదృష్టం అని మంత్రి రోజా పేర్కొన్నారు.

గతంలో ఏ నాయకుడైనా ప్రజల మధ్యకు వెళ్లాలంటే బిక్కుబిక్కుమంటూ ఆయా ప్రాంతానికి వెళ్లి హడావిడిగా వచ్చేసేవారని అప్పటి పరిస్థితి అలా ఉంటే, ఇప్పుడు ప్రజలు ఎదురువచ్చి హారతులు ఇచ్చి ఆప్యాయంగా నాయకులకు స్వాగతం పలుకుతున్న దృశ్యాలు ఎన్నో కనిపిస్తున్నాయన్నారు. వాగ్దానాలన్నిటిని 98 శాతంకు పైగా నెరవేర్చి మన నాయకులు తల ఎగరేసి ప్రజల్లోకి సంతోషంగా సంతృప్తిగా వెళ్లడం గమనార్హం అని మంత్రి రోజా అన్నారు.

అనంతరం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ, గ్రామీణ నీటి పథకం అమలు తీరు గూర్చి క్షుణంగా చర్చించారు, సముద్రతీర ప్రాంతానికి సమీపంలో ఉన్న కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లో తాగునీటి సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్న ఆర్ డబ్ల్యూ ఎస్ ఆధికారులకు పదే పదే చెబుతున్నప్పటికీ ఆశించిన స్థాయిలో వారు సరిగా స్పందించడం లేదని మంత్రి జోగి రమేష్ ఆరోపించారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాలకు ట్యాంకర్ల ఏర్పాటు చేసి తాగు నీరు సరఫరా చేయాలని తాను గతంలోని సూచించానని అందుకు సంబంధించి ఏమేమి చర్యలు తీసుకున్నారని, ప్రశ్నిస్తూ, తాను ఆశించిన స్థాయిలో మార్పులు రాలేదని బంటుమిల్లి డిఈని మంత్రి ప్రశ్నించారు. తాగునీటి ఇబ్బందిని ఎదుర్కొంటున్న గ్రామాలకు గ్రామీణ నీటి సరఫరా పథకం అధికారులు నేరుగా వెళ్లి వాస్తవ పరిస్థితిని పరిశీలించాలన్నారు. కృత్తివెన్ను మండలం సీతనపల్లి వాటర్ స్కీములు సంబంధించి తాగునీరు సరఫరాలో సరైన నాణ్యత లేదని ఇటీవల తాను ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ఆ ఊరికి వెళ్ళగా గ్రామస్తులు నేరుగా తనకు తాగునీటి సరఫరా విషయమై ఫిర్యాదు చేశారని మంత్రి జోగి రమేష్ తెలిపారు. అలాగే చిన గొల్లపాలెం పరిస్థితి ఏ విధంగా ఉందని ప్రశ్నించారు, గ్రామం చివరి వరకు తాగునీరు సరఫరా అవుతుందా ? ఆ ప్రాంతంలో పైపులైన్ ఏర్పాటుకు 10 లక్షల రూపాయిలు మంజూరైందని, టెండర్లు పిలిచారా అని గ్రామీణ నీటి పథకం అధికారులను ఆయన నిలదీశారు. గూడూరు మండలం ఆర్వేపల్లే గ్రామంలో తాగునీటి సరఫరా పరిస్థితి తెలియచేయాలని కోరారు. పాత పైపులైను దెబ్బతినడంతో తాగునీరు' సరిగా సరఫరా కావడం లేదని గూడూరు డిఈ తెలిపింది. 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తే నూతన పైపులైన్ ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని ఆ అధికారిని మంత్రి ప్రశ్నించగా, తప్పకుండా ఆయా పైపులైన్ ఏర్పాటు ద్వారా ఆర్వేపల్లికి తాగునీరు సక్రమంగా అందించవచ్చని ఆమె తెలిపారు. అనంతరం మంత్రి జోగి రమేష్ గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ, తదితర శాఖలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు,



తర్వాత, కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ, ఈ సమీక్షలో చర్చించిన సమస్యల్లో అత్యధిక అంశాలు నిధులు అవసరం లేకుండా అధికారుల సమన్వయంతో పరిష్కరించగలవే ఉన్నాయన్నారు. ఆయా శాఖలు సమిష్టిగా కృషిచేసి త్వరితగతిన ఆయా సమస్యలను పరిష్కరించాలన్నారు. పెడన నియోజవర్గ పరిధిలో రోడ్ల అభివృద్ధి, మరమ్మతుల కోసం ప్రభుత్వం ఇటీవలే నిధులు మంజూరు చేసిందన్నారు. టెండర్ల ప్రకియ వెంటనే పూర్తి చేసి, పనులు సత్వరం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు కలెక్టర్ సూచించారు. అభివద్ధి పనుల నిర్వహణకు ప్రతి గ్రామ పంచాయితీకి రాష్ట్ర ప్రభుత్వం కోటి రూపాయలు నిధులు కేటాయించిదని, వీటితో పాటు నాడు-నేడు, మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం క్రింద పనులు అన్ని పంచాయితీల్లో విస్తతంగా జరుగుతున్నాయన్నారు. పిల్లల చదువు కోసం, కుటుంబ సభ్యుల వైద్యం కోసం అప్పులు పాలైయ్యే పరిస్థితి రాకుండా ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివిధ శాఖల అధికారులు గుర్తించాలని ఆయన సూచించారు . వీటి పరిష్కారం కోసం ఆయా శాఖల జిల్లా, డివిజన్, మండల అధికారులు నిర్ధిష్ట కార్యాచరణ రూపొందించి నివేదకలను తనకు పంపించాలని కలెక్టర్ పి రాజాబాబు ఆదేశించారు.

ఈ సమావేశంలో పామర్రు శాసనసభ్యులు అనిల్ కుమార్, జిల్లా రెవిన్యూ అధికారి వెంకటరమణ, డి ఆర్ డి ఏ ఏడి పి ఎస్ ఆర్ ప్రసాద్, హౌసింగ్ పీడీ జి.వి సూర్యనారాయణ, ట్రాన్స కో ఎస్ ఈ మురళీమోహన్, డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డిఈవో తాహెరా సుల్తానా, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదన రావు, గూడూరు జడ్పిటిసి వేముల సురేష్ రంగబాబు, పెడన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ రాజులపాటి చారుమతి రామానాయుడు, కృత్తివెన్ను జెడ్పిటిసి మైలా రత్నకుమారి, ఎంపీపీ కోనసాని గరుడ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి బాలగంగాధరరావు, బంటుమిల్లి ఎంపీపీ వెలివెల చినబాబు, గూడూరు మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి నాయుడు (పెదబాబు) పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.






**సాగర్ బోర్ వెల్స్**
సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.
సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్
గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి
బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ
ఫోన్ :7981075683, 9652246869

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా.యం.ఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయుర్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
9394139239
8143444459

- ఎఫ్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్లు
001-2489965595

- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan